# మహిళలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం

■ ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



ముథోల్ : కుట్టు మిషన్ల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, జూన్ 19 : తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నదని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముథోల్‌లోని పశుపతి నాథ్ శివాలయంలో సన్‌స్కిల్, వైష్ణవి యువ భారత్, ఐలాజిక్ సంస్థ ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 35 మంది నిరుద్యోగులకు ధ్రువీకరణ పత్రాలను, కుట్టు మిషన్ల జిల్లా ఎస్టీ సంక్షేమ సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు టైలరింగ్‌తో పాటు మగ్గం వర్క్స్, కంప్యూటర్ తదితర కోర్సులు ఉన్నాయని వాటిని నేర్చుకోవాలని సూచించారు. కుట్టు మిషన్ నేర్చుకున్న యువతులు పూర్తి స్థాయిలో ఆ రంగంలో రాణించాలన్నారు. వీటితో వారి ఆర్థిక పరిస్థితిపాటు నైపుణ్యాన్ని మెరుగు పర్చుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. అంది వచ్చిన అవకాశాలను, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాల న్నారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘం తరపున శాలువాతో సత్కరించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు, ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, సంజీవ్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ్ వాగ్మారే, మగ్దూమ్, శిక్షణ సంస్థ డైరెక్టర్లు కే అవినాశ్ కుమార్, గురుచరణ్, కోఆర్డినేటర్ సంగీత, సురేఖ, సమీరా బేగంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కుంటాల, జూన్ 19 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినకొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధిపొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గజ్జారాం, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తు, పెంట దశరథ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే తనిఖీలు

భైంసా, జూన్ 19 : అసాంఘిక శక్తుల ఆట కట్టించడంతోపాటు నేరాలను నియంత్రించేం దుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహి స్తున్నట్లు పట్టణ సీఐ ఎల్ శీను పేర్కొన్నారు. సోమవారం భైంసాలోని పూలే నగర్‌లో కమ్యూ నిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడ డంతో పాటు ఎప్పటికప్పుడు ప్రజల్లో భరోసా కల్పించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. సరైన పత్రాలు లేని 93 ద్విచక్ర వాహనాలు, 2 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్టణ సీఐ ఎల్ శీను

## 21న యోగా దినోత్సవం

భైంసా, జూన్, 19 : ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్లు అధ్యక్షుడు దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయం 5.30 నుంచి 7.00 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.



కౌశిక్‌ను సన్మానిస్తున్న నాయకులు

## ఘన సన్మానం

భైంసా, జూన్, 19: ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కుంసర గ్రామానికి చెందిన మారుపాక కౌశిక్ ఆల్ ఇండియా స్థాయిలో 1004 ర్యాంకు ఓబీసీ పరంగా 170వ ర్యాంకు సాధించాడు. సోమవారం నర్సింహనగర్ లో ఆయనను భైంసా పట్టణ విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం నాయకులు సన్మానించి స్వీట్లు తినిపించారు. భైంసా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి డా. సాగర్, కోశాధికారి అశోకవర్ధన చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బెజ్జంకి రవీంద్రచారి, ప్రధాన కార్య దర్శి రంగు శ్రీను, ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, కోశాధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా సుధాకర్

భైంసా, జూన్, 19 : ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ప్రిన్సిపాళ్లను ఎంపిక చేసింది. అందులో నిర్మల్ జిల్లా నుంచి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఎంపికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో అభినందించనున్నారు.

## ఎస్పీని కలిసిన కిష్టాపూర్ గ్రామస్తులు

లోకేశ్వరం, జూన్ 19 : మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువులో చేపల ఆదాయం ఆ గ్రామస్తులు లోకేశ్వరం మత్స్య కారులు సమానంగా పంచుకునేవారు. ఇప్పుడు మత్స్య కారులు దీనిపై కిష్టాపూర్ గ్రామస్తులకు సంబంధం లేదని వారం రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా గ్రామ సర్పంచ్, వీడీసీ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కిష్టాపూర్ గ్రామస్తులు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, వీడీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గణపతి రెడ్డి, దేవేందర్‌రెడ్డి, గంగా సాయిలు, చిన్నయ్య పాల్గొన్నారు.



భైంసా : మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



తానూర్ : కోలూర్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# మొక్కలు నాటండి.. సంరక్షించండి..

■ ప్రజాప్రతినిధులు, అధికారులు

■ ఘనంగా హరితోత్సవం

భైంసా, జూన్ 19 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. హరితోత్సవంలో భాగంగా సోమవారం భైంసాలోని డంప్ యార్డులో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరితహారంతో పట్టణం పచ్చదనం పరుచుకున్న దన్నారు. పలు ఏరియాల్లో మొక్కలు నాటారు. డీఈ నాగేశ్వర్ రావు, ఏఈ యాకుబ్ అలీ, మెప్మా సిబ్బంది దత్తు, వెంకటేశ్ పాల్గొన్నారు.

**భైంసా మండలంలో..**

భైంసాటౌన్, జూన్ 19 : మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీవో మోజమ్ హుస్సేన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమా రెడ్డి, ఈసీ రాజేశ్వర్, సర్పంచ్ దుప్పె గణేశ్, ఎంపీటీసీ అశోక్, నాయకులు రమేశ్ పాల్గొన్నారు.

**తానూర్‌లో..**

తానూర్, జూన్ 19 : మండలంలోని అన్ని గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని సర్పంచ్‌లు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తాడేవార్ విఠల్, కోలూర్‌లో సర్పంచ్ చంద్రకళ, వడ్‌గావ్‌లో సర్పంచ్ సంతోష్ మొక్కలను నాటారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు గోవింద్ పటేల్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీవో మోహన్‌సింగ్, ఏపీవో గంగాధర్, ఏఎస్ఐ భాను సింగ్, పంచాయతీ కార్యదర్శి జాదవ్ జాలం సింగ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు



ముథోల్ : ఎంపీపీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, ఎంపీడీవో



భైంసాటౌన్ : తిమ్మాపూర్ హరితోత్సవంలో పాల్గొన్న మండల అధికారులు, నాయకులు

**కుభీర్‌లో..**

కుభీర్, జూన్ 19 : మండలకేంద్రంతోపాటు పార్డి(బీ), పల్సి తదితర జీపీల్లో హరితోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో లింబాద్రి అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, సర్పంచ్ పానాజీ మీరా మాట్లాడారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మహిళలు మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఉప సర్పంచ్ ఇక్రం, సూది రాజన్న, పానాజీ విజయ్‌కుమార్, ఎంపీవో కవిరాజ్, హెచ్ఎం సురేశ్, డాక్టర్ కే రాజన్న, పాల్గొన్నారు.

**లోకేశ్వరంలో..**

లోకేశ్వరం, జూన్19 : హరితోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గడ్‌చాంద గ్రామంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, సర్పంచ్ వెంకట్‌రావు మొక్కలు నాటారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**హరితహరంలో భాగస్వాములు కావాలి**

ముథోల్, జూన్ 19 : హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, ఎంపీడీవో సురేశ్ బాబు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముథోల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఎక్సైజ్ శాఖ, అధికారులతో కలిసి చెరువు గట్లు, పాఠశాలల్లో, ఎంపీపీ కార్యాలయ ఆవరణలో వారు మొక్కలు నాటారు. ఏపీవో శిరీష, ఎక్సైజ్ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుభీర్ : పల్సి హైస్కూల్‌లో

